# ప్రజా మారాటల
తెలంగాణ జాతీయ దినపత్రిక
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు






ప్రయోగాత్మకంగా సమీకృత భూ భారతి పోర్టల్ అమలు
ఇక ఇంటి నుంచే రైతులకు భూ సేవలు



ప్రచురణ : జగిత్యాల సంపుటి : 05 సంచిక : 246 పేజీలు : 04 వెల రూ. 2 శుక్రవారం 03 - 04 - 2026


## తెలంగాణ ఎక్సైజ్ ఆదాయంలో సరికొత్త చరిత్ర

- రూ.44,557 కోట్లు ఆర్జించిన శాఖ
- 2025-26లో రూ.44,557 కోట్లు ఆర్జించిన శాఖ
- మద్యం అమ్మకాల ఆదాయం రూ.39,368 కోట్లకు చేరిక
- 9 శాతం మేర తగ్గుముఖం పట్టిన బీర్ల విక్రయాలు
- ఏడేళ్లలోనే రెట్టింపు అయిన ఎక్సైజ్ రాబడి



**హైదరాబాద్ :**

తెలంగాణ ఎక్సైజ్ శాఖ ఆదాయంలో సరికొత్త రికార్డు సృష్టించింది. శాఖ చరిత్రలో తొలిసారిగా ఒక ఆర్థిక సంవత్సరంలో ఆదాయం రూ.44,000 కోట్ల మైలురాయిని అధిగమించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఎక్సైజ్ శాఖకు అన్ని మార్గాల ద్వారా కలిపి మొత్తం రూ.44,557 కోట్ల ఆదాయం సమకూరింది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఒకే ఏడాదిలో ఇంత భారీ మొత్తంలో ఆదాయం రావడం ఇదే ప్రథమం. 2025-26 ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.40,209 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. దీని ద్వారా ప్రభుత్వానికి ఎక్సైజ్ సుంకం రూపంలో రూ.39,368 కోట్ల ఆదాయం లభించింది. వీటికి అదనంగా, రాష్ట్రంలోని 2,620 మద్యం దుకాణాల లైసెన్స్ ఫీజుల ద్వారా రూ.1,771 కోట్లు, 1,214 బార్ల ద్వారా రూ.549 కోట్లు వచ్చాయి. ఇక కొత్తగా ఏర్పాటు చేసిన దుకాణాల లైసెన్స్‌ల కోసం వచ్చిన దరఖాస్తుల రూపంలో నాన్-రిఫండబుల్ ఫీజు కింద మరో రూ.2,869 కోట్లు ఖజానాకు చేరాయి.గత ఏడేళ్ల కాలంలో ఎక్సైజ్ ఆదాయం రెట్టింపు కావడం గమనార్హం. 2018-19లో రూ.20,859 కోట్లుగా ఉన్న రాబడి, 2025-26 నాటికి రూ.44 వేల కోట్లను దాటింది. పరిమాణం పరంగా చూస్తే మద్యం (లిక్కర్) విక్రయాలు పెరిగినా, బీర్ల అమ్మకాలు మాత్రం తగ్గుముఖం పట్టాయి. గత ఏడాదితో పోలిస్తే - మిగతా 2 లో

## తెలంగాణలో కరెంట్ ఛార్జీల పెంపు లేదు


2 లో

- టీ-ఈఆర్సీ కీలక నిర్ణయాలు
- తెలంగాణలో కరెంట్ షాక్‌తో చనిపోతే రూ.8 లక్షలు
- విద్యుత్ షాక్‌తో మరణిస్తే రూ.8 లక్షల ఎక్స్‌గ్రేషియా
- ఈ ఏడాది కరెంట్ ఛార్జీల పెంపు లేదని స్పష్టం చేసిన ఈఆర్సీ
- రెండు నెలల్లోపే బాధిత కుటుంబాలకు పరిహారం అందించాలని ఆదేశం
- సోలార్ విద్యుత్ వినియోగదారులకు బిల్లుల్లో సర్దుబాటు చేయాలని సూచన
- డిస్కంల లోటు భర్తీకి రూ.14,000 కోట్లు ఇవ్వనున్న ప్రభుత్వం

## తెలంగాణలో 2 లక్షల కొత్త పెన్షన్లు

2 లో

- రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం
- చేయూత కింద 2 లక్షల కొత్త పెన్షన్లకు ప్రభుత్వం ఆమోదం
- బడ్జెట్‌లో రూ.233 కోట్లు కేటాయించిన రేవంత్ సర్కార్
- మూడేళ్లుగా పేరుకుపోయిన 12 లక్షలకు పైగా దరఖాస్తులు
- లబ్ధిదారుల ఎంపిక అధికారులకు అతిపెద్ద సవాల్

## చంద్రుడి వద్దకు ఐఫోన్లతో వ్యోమగాములు


2 లో

- చరిత్రలో తొలిసారిగా నాసా కీలక నిర్ణయం
- ఆర్టెమిస్-2 మిషన్‌లో వ్యోమగాములు వ్యక్తిగత ఐఫోన్లు తీసుకువెళ్లేందుకు నాసా అనుమతి
- సుమారు 50 ఏళ్ల తర్వాత చంద్రుడి వద్దకు వెళ్తున్న తొలి మానవసహిత యాత్ర ఇది
- ఈ ఫోన్లు ఏరోప్లేన్ మోడ్‌లో పనిచేస్తాయని, కేవలం కెమెరాలుగా ఉపయోగపడతాయన్న నాసా
- 10 రోజుల పాటు కొనసాగనున్న నలుగురు వ్యోమగాములతో కూడిన ఈ యాత్ర

## జోధ్‌పూర్ బాలాజీ ఆలయంలో మహిళా భక్తులపై దాడి

- క్యూలైన్ లో మొదలైన గొడవ.. వైరల్ గా మారిన వీడియో
- గర్భగుడి సమీపంలో జుట్టు పట్టుకుని ఈడ్చి కొట్టిన దుండగులు
- ఫుటేజీ ఆధారంగా నిందితులను అరెస్టు చేసిన పోలీసులు



**జోధ్‌పూర్ :**

రాజస్థాన్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రం జోధ్‌పూర్ బాలాజీ ఆలయంలో దారుణం చోటుచేసుకుంది. దైవ దర్శనానికి వచ్చిన ఇద్దరు మహిళలపై కొందరు వ్యక్తులు దాడి చేశారు. గర్భగుడి సమీపంలోనే వారి జుట్టు పట్టుకుని నేలపై ఈడ్చుకెళ్లి కొట్టారు. ఈ అమానుష ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర దుమారం రేగుతోంది.స్థానికుల సమాచారం ప్రకారం.. ఆలయంలో దర్శనం కోసం ఉన్న క్యూలైన్‌లో రెండు వర్గాల మధ్య చిన్నపాటి వాగ్వాదం మొదలైంది. ఇది - మిగతా 2 లో



## రూ.167 కోట్లు పలికిన రాజా రవివర్మ పెయింటింగ్

- రూ.167 కోట్లు పలికిన రాజా రవివర్మ 'యశోదకృష్ణ' పెయింటింగ్
- కొనుగోలు చేసిన సైరస్ పూనావాలా
- ముంబైలో ఆక్షన్ నిర్వహించగా కొనుగోలు చేసిన సీరమ్ వ్యవస్థాపకులు
- 1890లలో రాజా రవివర్మ గీసిన యశోద కృష్ణ పెయింటింగ్
- అత్యంత ఖరీదైన భారతీయ కళాఖండంగా రికార్డు

**ముంబై :**

ప్రముఖ భారతీయ చిత్రకారుడు రాజా రవివర్మ గీసిన యశోద, చిన్నికృష్ణుడి పెయింటింగ్ వేలంలో రూ.167.2 కోట్లకు అమ్ముడుపోయింది. ముంబైలో సాఫ్రాన్ ఆర్ట్ స్ప్రింగ్ లైవ్ ఆక్షన్ నిర్వహించగా, - మిగతా 2 లో


2 లో

## అమెరికా లొంగిపోయేవరకు యుద్ధం కొనసాగుతుంది

- ట్రంప్ వ్యాఖ్యలపై ధీటుగా స్పందించిన ఇరాన్
- ఇరాన్ నౌకాదళం, వాయుసేన తీవ్రంగా బలహీనపడ్డాయన్న ట్రంప్
- ట్రంప్ చెప్పినట్లు తమ సైనిక సామర్థ్యాలను దెబ్బతినలేదన్న ఇరాన్
- మా ఆయుధ సంపత్తి గురించి అమెరికాకు సమాచారం లేదన్న ఇరాన్

# రాజధాని అమరావతి

- ఇక అమరావతికి తిరుగులేదు
- రాష్ట్రానికి కొత్త శకం మొదలైంది
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- రాజ్యసభలోనూ ఆమోదం పొందిన అమరావతి బిల్లు
- మూజువాణి ఓటుతో బిల్లుకు రాజ్యసభ ఆమోదం
- అమరావతిని ఏకైక రాజధానిగా గుర్తించిన పార్లమెంట్
- ఇప్పటికే అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారనున్న అమరావతి బిల్లు
- ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాకు ప్రత్యేక కృతజ్ఞతలు



**అమరావతి :**

ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతికి చట్టబద్ధత దిశగా కీలక ఘట్టం పూర్తయింది. లోక్‌సభలో ఆమోదం పొందిన బిల్లుకు రాజ్యసభ కూడా పచ్చజెండా ఊపింది. రాజ్యసభలో బిల్లుపై జరిగిన చర్చలో అమరావతికి తిరుగులేని మద్దతు దక్కింది. బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన సవరణ బిల్లును కేంద్రమంత్రి నిత్యానందరాయ్ రాజ్యసభలో ప్రవేశపెట్టారు. సభ్యుల సమ్మతితో రాజ్యసభ ఛైర్మన్ సి.పి.రాధాక్రిష్ణన్ బిల్లుపై చర్చకు ఆమోదం తెలిపారు.అమరావతికి చట్టబద్ధతకు కాంగ్రెస్, BJP, TDP, ఆప్, తృణమూల్, BJD, JDU, RJD, BRS, ఉద్ధవ్ శివసేన పార్టీల ఎంపీలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలుగు ప్రజలందరికి ఇవాళ చరిత్రాత్మకమైన రోజు అని అన్నారు. "బిల్లు ప్రవేశపెట్టడాన్ని తెలుగు ప్రజలంతా గర్వంగా భావిస్తున్నారు. ప్రజా రాజధాని అమరావతి చరిత్రలో గుర్తుంటుంది. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకోవడం మా నాయకుడు నేర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని గురించి ప్రజలకు స్పష్టత ఇస్తున్నాం. రాజధాని కోసం ఉద్యమించిన రైతులు, - మిగతా 2 లో


2 లో

## అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఆమోదం

- వాకౌట్ చేసిన వైసీపీ
- అమరావతికి చట్టపరమైన భరోసా కల్పిస్తూ చట్టసవరణ బిల్లు
- రాజ్యసభలో చర్చ అనంతరం బిల్లుకు ఆమోదం
- ఇప్పటికే లోక్ సభలో బిల్లుకు ఆమోదం



## లోకేశ్‌కు 'కంగ్రాట్స్' చెప్పిన మోదీ


- ప్రధానిని కలిసిన మంత్రి లోకేశ్, ఎంపీలు
- ప్రధాని మోదీతో మంత్రి లోకేశ్, కూటమి ఎంపీల భేటీ
- బిల్లు ఆమోదంపై ప్రధానికి ధన్యవాదాలు తెలిపిన లోకేశ్
- మంగళగిరి శాలువాతో ప్రధానిని సత్కరించిన లోకేశ్

**అమరావతి :**

అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించడంపై ప్రధాని మోదీకి మంత్రి నారా లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు. ఎంపీలతో కలిసి నేడు మోదీని ఆయన కలిశారు. మంగళగిరి శాలువాతో ప్రధానిని లోకేశ్ సత్కరించారు. ఈ సందర్భంగా "కంగ్రాట్స్" అని లోకేశ్‌కు మోదీ చెప్పినట్లు తెలిసింది.ప్రధాని నరేంద్ర మోదీతో విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, కూటమి ఎంపీల బృందం భేటీ అయింది. లోక్‌సభలో అమరావతి చట్టబద్ధత కల్పిస్తూ బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో లోకేశ్‌తో పాటు ఎంపీలు ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. మోదీని శాలువాతో లోకేశ్ సత్కరించారు. ఈ సందర్భంగా కంగ్రాట్స్ అంటూ ఆయన్ను - మిగతా 2 లో

# సంపాదకీయం

## వ్యసనాలను జయించండి జీవితాన్ని గెలవండి




మనిషి జీవితంలో విజయాన్ని నిర్ణయించేది అతని అలవాట్లు. మంచి అలవాట్లు మనిషిని ఉన్నత స్థాయికి తీసుకెళ్తే, చెడు అలవాట్లు అంటే వ్యసనాలు అతడిని నెమ్మదిగా పతనానికి నెట్టేస్తాయి. వ్యసనం అనేది కేవలం మద్యం, దూమపానం, డ్రగ్స్, గంజాయి వంటి వాటికే పరిమితం కాదు; మనసులో ఉండే ఈర్ష్య, ద్వేషం, కామం, క్రోధం వంటి భావాలూ కూడా ప్రమాదకరమైన వ్యసనాలే. వ్యసనం ఏదైనా మొదట చిన్న అలవాటుగా మొదలవుతుంది. "ఇది ఒక్కసారి మాత్రమే" అనే ఆలోచనతో, ఒక్కసారే అని ప్రోత్సహించేవాళ్ళు ఉండడం వలన మొదలై క్రమంగా మీ జీవితాన్ని నియంత్రించే స్థాయికి చేరుతుంది. ఆకర్షణతో మొదలై వ్యసనం ఆధీనంలోకి వెళ్లే పరిస్థితి వస్తుంది. ఒక వ్యక్తి తనను తాను కోల్పోయే పరిస్థితి కూడా ఏర్పడుతుంది. ఇది శరీరానికే కాకుండా మనసుకీ, కుటుంబానికీ, సమాజానికీ హానికరం. మద్యం, దూమపానం, డ్రగ్స్ వంటి వ్యసనాలు మొదట తాత్కాలిక ఆనందం ఇస్తాయి. కానీ అవి క్రమంగా శరీరాన్ని బలహీనపరుస్తాయి, ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. హృదయ సమస్యలు, ఊపిరితిత్తుల వ్యాధులు, మానసిక అస్థిరత వంటి సమస్యలు పెరుగుతాయి. ఈ వ్యసనాలు మనిషి జీవితకాలాన్ని కూడా తగ్గిస్తాయి. ఈర్ష్య, ద్వేషం, కామం, క్రోధం వంటి భావాలు మనసును నశింపజేస్తాయి. ఇవి ఆలోచనలను చెడగొట్టి, మంచి నిర్ణయాలు తీసుకునే శక్తిని తగ్గిస్తాయి. ఈ వ్యసనాలు వ్యక్తిత్వాన్ని క్షీణింపజేస్తాయి మరియు అన్ని రకాల సంబంధాలను దెబ్బతీస్తాయి. నీ అనుకునే వారినందరిని దూరం చేస్తాయి. మీకు తెలియకుండానే మీరు ఒంటరి వారవుతారు వ్యసనాల వల్ల ఆరోగ్యం పాడవుతుంది కుటుంబ సంబంధాలు దెబ్బతింటాయి, ఆర్థిక సమస్యలు వస్తాయి, సమాజంలో గౌరవం తగ్గుతుంది, మనసులో నిస్సహాయత పెరుగుతుంది మనస్సు నియంత్రణ కోల్పోతుంది, అనవసరమైన పనులు, అనవసరమైన నిర్ణయాలు తీసుకుంటారు, అనేక తీవ్ర నష్టాలు వాటిల్లుతాయి. జీవితంలో మార్పును కోరుకుంటే జయించే మార్గాలు గోచరిస్తాయి. స్వీయ అవగాహనతో మీలో ఉన్న వ్యసనాన్ని అంగీకరించడం మొదటి అడుగు. దృఢ సంకల్పంతో "ఇది నాకు అవసరం లేదు" అనే నిర్ణయం కఠినంగా తీసుకోవాలి. చెడు అలవాట్లకు దూరంగా ఉండే మంచి పరిసరాలు, సానుకూలమైన వాతావరణాన్ని ఎంచుకోవాలి. వ్యాయామం, ధ్యానం, పుస్తక పఠనం వంటి మంచి అలవాట్లవైపు మనస్సును కేంద్రీకరించాలి. మార్పుకోసం మీ కుటుంబం, స్నేహితులు లేదా గురువుల సహాయం మొహమాట పడకుండా తీసుకోవాలి. వ్యసనాలను జయించడం కష్టమే కానీ అసాధ్యం కాదు. ప్రతి చిన్న ప్రయత్నం ఒక పెద్ద మార్పుకు దారితీస్తుంది. జీవితం విలువైనది దానిని వ్యసనాల బానిసగా కాకుండా, విజయానికి మార్గదర్శకంగా మార్చుకోవాలి. సమాజంలో గౌరవంగా బ్రతకాలంటే, మంచి పేరు సంపాదించాలంటే వ్యసనాలకు దూరంగా ఉండాలి. శరీరాన్ని, మనసును పవిత్రంగా ఉంచుకుంటేనే నిజమైన ఆనందం లభిస్తుంది.



డాక్టర్. వై. సంజీవ కుమార్,
ఫౌండర్ & ప్రెసిడెంట్, స్కై ఫౌండేషన్.
9393613555, 9493613555.

## అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఆమోదం

**మొదటిపేజీ తరువాయి** – అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టపరమైన భరోసా కల్పిస్తూ ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టసవరణ బిల్లుకు రాజ్యసభలో కూడా ఆమోదం లభించింది. మూజువాణి ఓటుతో బిల్లుకు ఆమోదం తెలిపింది. ఇప్పటికే ఈ బిల్లుకు లోక్ సభ ఆమోదం తెలిపింది. ఈరోజు రాజ్యసభలో చర్చ అనంతరం ఆమోదం తెలిపింది.కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి ఈ బిల్లుపై చర్చను ప్రారంభించారు. బిల్లుపై చర్చ సమయంలో వైసీపీ ఎంపీలు వాకౌట్ చేశారు.రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందిన అనంతరం రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఏపీ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అమరావతికి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదం ఉంటుందని అన్నారు. కాగా, రాష్ట్రపతి ఆమోదం అనంతరం ఇది చట్టంగా మారనుంది. సభలో 11 పార్టీలకు చెందిన 17 మంది ఎంపీలు చర్చలో పాల్గొన్నారు. పది పార్టీలకు చెందిన ఎంపీలు మద్దతిచ్చారు.

## రూ.167 కోట్లు పలికిన రాజా రవివర్మ పెయింటింగ్

**మొదటిపేజీ తరువాయి** – రాజా రవివర్మ గీసిన ఈ చిత్రాన్ని దక్కించుకునేందుకు చాలామంది పోటీపడ్డారు. చివరకు దీనిని ప్రముఖ పారిశ్రామికవేత్త, సీరమ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు సైరస్ పూనావాలా దక్కించుకున్నారు.రాజా రవివర్మ ఈ ఆయిల్ పెయింటింగ్‌ను 1890లలో గీశారు. వేలంలో రూ.167 కోట్లు పలకడంతో అత్యంత ఖరీదైన ఆధునిక భారతీయ కళాఖండంగా యశోద, కృష్ణ చిత్రం నిలిచింది. గత సంవత్సరం ఎంఎఫ్ హుస్సేన్ గీసిన ఓ పెయింటింగ్ రూ.118 కోట్లకు అమ్ముడుపోయింది. దీనిని ఢిల్లీకి చెందిన కిరణ్ నాదర్ దక్కించుకున్నారు.పెయింటింగ్ కొనుగోలు చేయడం ఎంతో గౌరవంగా ఉందని, ఇది తన బాధ్యత అని సైరస్ పూనావాలా మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. ఇది జాతీయ సంపద అని, దీనిని క్రమంగా ప్రజల వీక్షణ కోసం అందుబాటులో ఉంచాలని ఆయన అభిప్రాయపడ్డారు.

## జోధ్‌పూర్ బాలాజీ ఆలయంలో మహిళా భక్తులపై దాడి

**మొదటిపేజీ తరువాయి** – కాస్తా తీవ్రమై ఘర్షణకు దారితీసింది. దీంతో ఆగ్రహంతో రెచ్చిపోయిన ఓ వర్గానికి చెందిన కొందరు పురుషులు, ఇద్దరు మహిళలపై విచక్షణారహితంగా దాడికి దిగారు. నిందితులు వారి జుట్టు పట్టుకుని ఈడ్చుకెళ్లి కాళ్లతో తన్నారు."మమ్మల్ని కొట్టొద్దు, కాపాడండి" అంటూ బాధితులు ఆర్తనాదాలు చేస్తున్నా ఎవరూ పట్టించుకోలేదు. ఆ సమయంలో అక్కడ చాలా మంది భక్తులు ఉన్నప్పటికీ, దాడిని అడ్డుకునేందుకు ఎవరూ ముందుకు రాలేదు. కొందరు భయంతో చూస్తూ నిల్చోగా, మరికొందరు ఈ దృశ్యాలను తమ ఫోన్లలో చిత్రీకరించడం గమనార్హం.ఈ దాడి వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేశారు. వీడియో ఫుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించి కొందరిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. పవిత్ర స్థలంలో మహిళలపై ఇలాంటి దాడి జరగడంపై మహిళా సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

## అమెరికా లొంగిపోయేవరకు యుద్ధం కొనసాగుతుంది

**మొదటిపేజీ తరువాయి** – అమెరికా తమకు లొంగిపోయేవరకు ఈ యుద్ధం కొనసాగుతుందని ఇరాన్ హెచ్చరించింది. ఇరాన్ నౌకాదళం, వాయుసేన తీవ్రంగా బలహీనపడ్డాయని, వారి నాయకత్వాన్ని తీవ్రస్థాయిలో దెబ్బతీశామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇరాన్ ధీటుగా స్పందించింది. ట్రంప్ చెప్పినట్లుగా తమ సైనిక సామర్థ్యాలు దెబ్బతినలేదని పేర్కొంది. అమెరికా అవమానానికి గురై, పశ్చాత్తాపపడి, లొంగిపోయే వరకు ఈ యుద్ధం కొనసాగుతుందని స్పష్టం చేసింది.ఈ మేరకు ఇరాన్ మిలిటరీ కమాండ్ ప్రధాన కేంద్రం అధికార ప్రతినిధి ప్రకటన చేయగా, ఇరాన్ అధికారిక మీడియా ప్రసారం చేసింది. తమ దేశ సైనిక బలం, విస్తృతమైన వ్యూహాత్మక సామర్థ్యాల గురించి అమెరికా నిఘా వర్గాలకు పూర్తి సమాచారం లేదని పేర్కొంది.వ్యూహాత్మక క్షిపణులు, సుదూర లక్ష్యాలను ఛేదించే డ్రోన్లు, అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థలు, ప్రత్యేక ఆయుధాల ఉత్పత్తి కేంద్రాలతో పాటు సైనిక మౌలిక సదుపాయాలు ధ్వంసం చేశామని ట్రంప్ చేసిన వాదనలను ఇరాన్ ఖండించింది. అమెరికా రాతి యుగం నాటి నేరాలను ఆధునిక యుగానికి తీసుకువస్తోందని ఆరోపించింది. చిన్నారుల హత్యలు, మానవత్వానికి మచ్చతెచ్చే నేరాలకు పాల్పడుతోందని ఆరోపించింది.

## తెలంగాణ ఎక్సైజ్ ఆదాయంలో సరికొత్త చరిత్ర

**మొదటిపేజీ తరువాయి** – బీర్ల విక్రయాలు 9 శాతం తగ్గి 387.34 లక్షల కేసులకు పరిమితమయ్యాయి. 2025 డిసెంబరులో పంచాయతీ ఎన్నికలు, నూతన సంవత్సర ఉవేడుకల కారణంగా రికార్డు స్థాయిలో రూ.5,051 కోట్ల అమ్మకాలు నమోదయ్యాయి.

# రాజధాని అమరావతి

**మొదటిపేజీ తరువాయి** – మహిళలకు సరైన న్యాయం దక్కింది. విభజన సమయంలో ఒక రాష్ట్రానికి రాజధాని ఉంది, మరో రాష్ట్రానికి లేదు' అని వెల్లడించారు.

**హామీలు అమలు చేయనందుకు పరిహారం ఇవ్వాలి :** అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి పాల్గొన్నారు. "బిల్లు ప్రవేశపెట్టడం రైతుల విజయం. రాజధాని ఉద్యమ సమయంలో రైతులను, మహిళలను తీవ్రంగా హింసించారు. రాజధానిపై 12 ఏళ్లుగా అస్పష్టతగా ఉంది. అస్పష్టత వల్ల పెట్టుబడులు వెనక్కి వెళ్లాయి. గత సీఎం(వైఎస్ జగన్) మూడు రాజధానుల పేరుతో రాజధాని లేకుండా చేశారు. విభజన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. దుగరాజపట్నం పోర్టు ఇస్తామని హామీ నెరవేర్చలేదు. విభజన హామీలన్నీ అమలు చేయాల్సిందే. ఇప్పటివరకు హామీలు ఎందుకు నెరవేర్చలేదో చెప్పాలి. హామీలు అమలు చేయనందుకు పరిహారం ఇవ్వాలి. 12 ఏళ్ల తర్వాత ఆస్తుల పంపకం పూర్తికాలేదు" అని రేణుకా చౌదరి తెలిపారు.

**తెలుగుజాతికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా :** అనంతరం బీజేపీ రాజ్యసభ సభ్యులు కె.లక్ష్మణ్ మాట్లాడుతూ, "రాజధాని కోసం 29 వేలమంది రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారు. భవ్య రాజధాని సాకారం కోసం ఏపీ ప్రజలు కలలు కన్నారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ సంకల్పం తీసుకున్నారు. వికసిత్ భారత్ సాకారం కోసం వికసిత్ ఆంధ్ర నిర్మాణం ఆవశ్యకం. వికసిత్ ఆంధ్రప్రదేశ్ కోసం వికసిత్ రాజధాని అవసరం ఉంది. రాజధాని కోసం సుదీర్ఘంగా పోరాడిన మహిళలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు.

**అమరావతికి చట్టబద్ధత బిల్లుకు మద్దతిస్తున్నాం :** అనంతరం బీజేపీ రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ, " అమరావతికి చట్టబద్ధత బిల్లుకు మద్దతిస్తున్నాం. అమరావతిని రాజధాని చేయడం ప్రజలందరికీ ఆమోదయోగ్యం. అమరావతికి పూర్తిగా మద్ధతు ఇస్తున్నా. అమరావతి ఏపీకి మధ్యలో ఉంటుంది. పాలనాపరంగా సౌలభ్యంగా ఉంటుంది. అమరావతి అభివృద్ధికి చంద్రబాబు తీవ్రంగా కృషిచేస్తున్నారు. పవిత్ర భూమిలో రాజధాని తప్పనిసరిగా వర్ధిల్లుతుంది. అందరికీ ఆమోదయోగ్యమైన రాజధానిని అందరూ సమర్థించాలి' అని అన్నారు.

**రాజ్యసభ నుంచి వైఎస్సార్సీపీ వాకౌట్ :** అనంతరం వైఎస్సార్సీపీ రాజ్యసభ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ," రాజధాని రైతులకు ప్లాట్లు ఎప్పుడు ఇస్తుందనే దానిపై బిల్లులో స్పష్టత లేదు. రైతులకు ప్లాట్లు ఎప్పుడు ఇస్తారో కూడా చెప్పాలి. ఏపీకి ప్రత్యేక హోదా విషయంపై బిల్లులో ప్రస్తావన లేదు. ప్రత్యేక హోదాపై ప్రస్తుత అధికార పార్టీ ఎప్పుడో మరచిపోయింది. ప్రత్యేక హోదాపై వైఎస్సార్సీపీ మాత్రం నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుంది. అమరావతి రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. వేలకువేల ఎకరాలు తీసుకున్నారు, ఏమాత్రం అభివృద్ధి చేయలేదు. ఇప్పటివరకు ఒక్క ప్లాటు కూడా అమరావతి రైతులకు ఇవ్వలేదు. ఈ భూములు చాలదన్నట్లు కొత్తగా మళ్లీ భూముల సేకరణ మొదలుపెట్టారు. అమరావతి రైతుల వేదన చంద్రబాబుకు పట్టట్లేదు. రెండేళ్లలోనే సుమారు రూ.3 లక్షల కోట్లు అప్పు చేశారు." అని ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. అనంతరం అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చ సమయంలోనే వైఎస్సార్సీపీ వాకౌట్ చేసింది.అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో 11 పార్టీల ఎంపీలు మాట్లాడారు. చర్చలో 17 మంది సభ్యులు పాల్గొన్నారు. వైఎస్సార్సీపీ మినహా అమరావతికి 10 పార్టీలు మద్దతు తెలిపాయి. ఎలాంటి సవరణలు లేకుండా ఉభయ సభల్లో అమరావతి చట్టబద్దత బిల్లు ఆమోదం పొందింది. ఆంధ్రప్రదేశ్‌కు కొత్త రాజధానిగా అమరావతి ఏర్పాటైన నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు నేతృత్వంలో అమరావతి అంతర్జాతీయ నగరంగా ఎదుగుతుందని ఆకాంక్షించారు. బిల్లుపై అన్ని పార్టీల సభ్యుల ప్రసంగాలపై జవాబిచ్చిన కేంద్రమంత్రి నిత్యానందరాయ్ ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి రూపంలో కొత్త రాజధాని వచ్చిందని అభినందనలు తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యాలను చేరడంతో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషించేలా అమరావతి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. బిల్లుకు సభ్యులందరి మద్దతు ఉంది కనుక పాస్ చేయాలని రాజ్యసభ ఛైర్మన్‌ను కోరారు. అనంతరం సభ్యులందరి సమ్మతితో అమరావతికి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఛైర్మన్ సి.పి.రాధాక్రిష్ణన్ ఆమోదముద్ర వేశారు. సభ్యుల జై అమరావతి, జై భారత్ నినాదాలు సభలో మార్మోగాయి. వేంకటేశ్వరుడి ఆశీస్సులతో అమరావతి, ఆంధ్రప్రదేశ్ ప్రజలు వర్ధిల్లాలని ఉపరాష్ట్రపతి రాధాక్రిష్ణన్ ప్రార్థించారు. అమరావతికి చట్టబద్ధత బిల్లుపై చర్చను మంత్రి నారా లోకేశ్, లోక్‌సభ ఎంపీలు, ముఖ్య నేతలతో కలిసి గ్యాలరీలో కూర్చొని ఆసక్తిగా వీక్షించారు. చర్చ ముగిసి బిల్లు ఆమోదం పొందగానే అంతా లేచి కరతాళధ్వనులతో హర్షం వ్యక్తం చేశారు.

# లోకేశ్‌కు 'కంగ్రాట్స్' చెప్పిన మోదీ

**మొదటిపేజీ తరువాయి** – ప్రధాని అభినందించారు. అనంతరం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లను కూడా లోకేశ్ ఎంపీలు కలిశారు. సభలో బిల్లు పెట్టి ఆమోదం పొందేందుకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు."అమరావతి బిల్లు చట్టబద్ధత బిల్లుపై లోక్‌సభలో ఆమోదం లభించిన సందర్భంగా ప్రధాని మోదీని కలవడం నాకు దక్కిన గౌరవం. లోక్‌సభలో అమరావతి బిల్లు ఆమోదం పొందినందుకు, ఆంధ్రప్రదేశ్ కోట్లాది ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అదే విధంగా అమరావతి రాజధాని కోసం రైతుల సుదీర్ఘ పోరాటాన్ని మోదీతో పంచుకున్నానుఎక్స్‌లో మంత్రి లోకేశ్ ట్వీట్: "అమరావతి చట్టబద్ధత బిల్లు పార్లమెంటు ఉభయ సభల ద్వారా ముందుకు సాగుతున్న ఈ తరుణంలో రాష్ట్రం భవిష్యత్ కోసం, రైతులు కోసం నిలిచిన మన కూటమి ఎంపీలను ఈరోజు కలవడం ఎంత సంతోషంగా ఉంది" అని మంత్రి లోకేశ్ తన ఎక్స్ వేదిక ద్వారా ట్వీట్ చేశారు.జగన్ ఒక్క ఇటుకనూ తాకలేరు: వైఎస్సార్సీపీ అధినేత జగన్ ఎన్ని జన్మలెత్తినా అమరావతిలో ఒక్క ఇటుకను కూకడా తాకలేరని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అమరావతి బిల్లు పై చర్చలో పాల్గొనకుండా వైఎస్సార్సీపీ సభ్యులు వాకౌట్ చేయడం వారి ద్రోహబుద్ధికి నిదర్శనమని మండిపడ్డారు. అమరావతి చరిత్ర-సంస్కృతి, ఆవశ్యకతను సభ్యులు వివరిస్తుంటే ఒక ఆంధ్రుడిగా తన రోమాలు నిక్కబొడుచుకున్నాయని బుధవారం (నిన్న) ఎక్స్ వేదికగా తెలిపారు.కేంద్ర ప్రభుత్వం, దేశంలోని వివిధ పార్టీలు మద్దతుగా నిలవడం, 5 కోట్ల ఆంధ్ర ప్రజల ఆకాంక్షకు అద్దం పట్టిందని మంత్రి లోకేశ్ తెలిపారు. లోక్‌సభ వేదికగా అమరావతి గొప్పతనం దేశమంతటకీ మరోసారి పరిచయమైందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. చర్చ మొత్తం టీవీలో చూశానన్నారు. ఎంతో ఉత్కంఠగా అనిపించిందని అన్నారు. రాష్ట్రాభివృద్ధిని ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ శాశ్వతం రాజధాని అమరావతి అజరామరం అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు నేడు రాజ్యసభ ముందుకు రానుంది. ఏపీ రాజధానిగా అమరావతిని ఖరారు చేస్తూ రూపొందించిన చట్ట సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. వెంటనే ఈ బిల్లు రాజ్యసభకు వచ్చినట్లు సెక్రటరీ జనరల్ ప్రకటించారు. ఇవాళ కేంద్రమంత్రి నిత్యానంద రాయ్ బిల్లును రాజ్యసభలో ప్రవేశ పెట్టనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి దాదాపు గంటసేపు బిల్లుపై చర్చ జరిగే అవకాశం ఉంది. అమరావతి బిల్లుపై రాజ్యసభలో జరిగే చర్చను గ్యాలరీ నుంచి లోకేశ్ వీక్షించనున్నారు. మరోవైపు లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడంపై పార్టీ ఎంపీలను మంత్రి లోకేశ్ అభినందించారు.

# చంద్రుడి వద్దకు ఐఫోన్లతో వ్యోమగాములు

**మొదటిపేజీ తరువాయి** - అంతరిక్ష ప్రయోగాల్లో అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ (నాసా) మరో చారిత్రక మార్పుకు శ్రీకారం చుట్టింది. చరిత్రలో తొలిసారిగా, లోతైన అంతరిక్షంలోకి (డీప్ స్పేస్) వెళ్తున్న తమ వ్యోమగాములకు వ్యక్తిగత ఐఫోన్లు తీసుకువెళ్లేందుకు అనుమతి ఇచ్చింది. ఫ్లోరిడాలోని కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం నింగిలోకి దూసుకెళ్లిన ఆర్టెమిస్-2 మిషన్‌లో ఈ కొత్త విధానాన్ని అమలు చేస్తున్నారు. ఈ మిషన్ ద్వారా మానవసహిత యాత్ర 50 ఏళ్లకు పైగా విరామం తర్వాత చంద్రుడి సమీపంలోకి వెళ్తోంది.రీడ్ వైస్‌మన్, విక్టర్ గ్లోవర్, క్రిస్టినా కోచ్, జెరెమీ హాన్సెన్‌లతో కూడిన నలుగురు వ్యోమగాముల బృందం, ఓరియన్ స్పేస్‌క్రాఫ్ట్‌లో 10 రోజుల పాటు చంద్రుడి చుట్టూ ప్రయాణించి తిరిగి రానుంది. ఈ ప్రయాణంలో తమ వ్యక్తిగత క్షణాలను, అద్భుతమైన దృశ్యాలను బంధించేందుకు వీరికి ఐఫోన్లను ఉపయోగించుకునే వెసులుబాటు కల్పించారు.వ్యోమగాములు వినియోగించే పరికరాలను ఆధునీకీకరించే ప్రణాళికలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు నాసా అడ్మినిస్ట్రేటర్ జారెడ్ ఐజాక్‌మన్ ఈ ఏడాది ఆరంభంలో ప్రకటించారు. "మా వ్యోమగాములు తమ కుటుంబం కోసం ప్రత్యేక క్షణాలను బంధించుకోవడానికి, ప్రపంచంతో స్ఫూర్తిదాయకమైన చిత్రాలు, వీడియోలను పంచుకోవడానికి అవసరమైన సాధనాలను అందిస్తున్నాం" అని ఆయన గతంలో ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తెలిపారు.అయితే, అంతరిక్ష నౌకలోని వ్యవస్థలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు, డీప్ స్పేస్ ప్రయాణంలో ఈ ఫోన్లను పూర్తిగా 'ఏరోప్లేన్ మోడ్'లోనే ఉంచుతారు. అంటే ఇవి కేవలం హై-ఎండ్ కెమెరాలుగా మాత్రమే పనిచేస్తాయి. ప్రయాణ సమయంలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం మీదుగా వెళ్తున్నప్పుడు, అక్కడి వై-ఫైకి కనెక్ట్ అయి ఫోటోలు, ఈ-మెయిల్స్ పంపే అవకాశం ఉంటుంది. కానీ, వాయిస్ కాల్స్ చేసుకోవడం మాత్రం సాధ్యం కాదు. ఈ యాత్రలో వ్యోమగాములు చంద్రుడి ఉపరితలానికి సంబంధించిన లైవ్ చిత్రాలను తీయడంతో పాటు ఇంతకుముందు మానవ కంటికి కనిపించని కొన్ని ప్రదేశాలను గమనించనున్నారు. అలాగే, లోతైన అంతరిక్షం నుంచి పాక్షిక సూర్యగ్రహణాన్ని కూడా వీక్షించనున్నారు

# తెలంగాణలో కరెంట్ ఛార్జీల పెంపు లేదు

**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణలో విద్యుత్ వినియోగదారులకు రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) ఒకేసారి రెండు శుభవార్తలు అందించింది. రాష్ట్రంలో ఎవరైనా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మరణిస్తే ఇచ్చే ఎక్స్‌గ్రేషియాను భారీగా పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు ఈ ఏడాది కరెంట్ ఛార్జీల పెంపు ఉండబోదని స్పష్టం చేసి ప్రజలకు పెద్ద ఊరటనిచ్చింది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన టారిఫ్ ఆర్డర్‌ను తాజాగా ఈఆర్సీ విడుదల చేసింది.

**విద్యుత్ ప్రమాద మృతులకు భారీగా పెరిగిన పరిహారం.. 2 నెలల్లోనే చెల్లింపు**

ఇప్పటివరకు విద్యుత్ షాక్‌తో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తుండగా, దానిని మరో రూ.3 లక్షలు పెంచి రూ.8 లక్షలు చేసింది. ఈ పెంచిన పరిహారం ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. బాధితుడి కుటుంబానికి రెండు నెలల్లోపే ఈ సొమ్మును అందించాలని, జాప్యం జరిగితే అందుకు గల కారణాలను లిఖితపూర్వకంగా వివరించాలని డిస్కంలను ఆదేశించింది. వినియోగదారుడి తప్పిదం వల్ల ప్రమాదం సంభవించినా ఈ పరిహారం వర్తిస్తుందని స్పష్టం చేయడం గమనార్హం.

**పాత ఛార్జీలే కొనసాగింపు**


మరోవైపు ఈ ఏడాది కూడా పాత కరెంట్ ఛార్జీలనే కొనసాగించాలని ఈఆర్సీ నిర్ణయించింది. ఛార్జీల పెంపు ప్రతిపాదన ఏదీ లేదని స్పష్టం చేసింది. దీంతో పాటు ఇళ్ల పైకప్పులపై ఏర్పాటు చేసుకున్న సోలార్ ప్లాంట్ల వినియోగదారులకు ఊరట కల్పించింది. అదనపు యూనిట్ల వాడకంపై అధిక శ్లాబుల ప్రకారం వసూలు చేసిన అదనపు మొత్తాన్ని రాబోయే మూడు నెలల బిల్లుల్లో సర్దుబాటు చేయాలని డిస్కంలను ఆదేశించింది.ఈ ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ కొనుగోలుకు రూ.49,230 కోట్లకు, ఇతర వ్యయాలతో కలిపి మొత్తం రూ.64,950 కోట్లకు ఈఆర్సీ ఆమోదం తెలిపింది. అయితే, టీఎస్ఎన్‌పీడీసీఎల్, టీఎస్-




ఎస్‌పీడీసీఎల్‌ల ఆదాయ, వ్యయాల మధ్య సుమారు రూ.15,106 కోట్ల లోటు ఏర్పడుతుందని ఈఆర్సీ అంచనా వేసింది. ఈ లోటును భర్తీ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం రూ.14,000 కోట్ల ఆర్థిక సహాయం అందించడానికి అంగీకరించిందని తెలిపింది. మిగిలిన లోటును డిస్కంల రెగ్యులేటరీ ఆస్తిగా పరిగణించాలని సూచించింది.

# తెలంగాణలో 2 లక్షల కొత్త పెన్షన్లు

**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణలో కొత్త పెన్షన్ల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న లక్షలాది మందికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. చేయూత పథకం కింద కొత్తగా మరో 2 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా 2026-27 వార్షిక బడ్జెట్‌లో రూ.233 కోట్లను కేటాయించడంతో, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు రంగం సిద్ధమైంది. అయితే, ఇప్పటికే పేరుకుపోయిన లక్షలాది దరఖాస్తుల నుంచి అర్హులను గుర్తించడం అధికారులకు పెను సవాల్‌గా మారనుంది.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వివిధ కేటగిరీలలో 42.23 లక్షల మంది నెలనెలా చేయూత పెన్షన్లు పొందుతున్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత, చేనేత కార్మికులు, హెచ్ఐవీ, బోదకాలు బాధితులకు నెలకు రూ.2,016 చొప్పున ప్రభుత్వం అందిస్తోంది. దివ్యాంగులకు మాత్రం పెన్షన్‌ను రూ.4,016గా ఇస్తున్నారు. ఇప్పుడు ఈ జాబితాలోకి మరో 2 లక్షల మంది కొత్తగా చేరనున్నారు. గత మూడేళ్లుగా బోదకాలు, డయాలసిస్ బాధితులకు తప్ప కొత్తగా ఎలాంటి పెన్షన్లు మంజూరు కాకపోవడంతో అర్హులైన వారు తీవ్ర నిరాశలో ఉన్నారు.ఈ నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12 లక్షలకు పైగా దరఖాస్తులు ప్రభుత్వానికి చేరి పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల బడ్జెట్‌లో కొత్త పెన్షన్ల ప్రకటన వెలువడిన తర్వాత, ఫిబ్రవరి 20 నుంచి ప్రజావాణి వంటి కార్యక్రమాల ద్వారా దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తోడు, గురువారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న గ్రామసభల్లో కూడా భారీగా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం ఆమోదించినవి 2 లక్షల పెన్షన్లు కాగా, ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల సంఖ్య 12 లక్షలు దాటింది. వీటిలో వృద్ధాప్య పింఛన్ కోసం 4 లక్షలు, వితంతు, ఒంటరి మహిళల కోటాలో 3.5 లక్షలు, గీత, చేనేత కార్మికుల విభాగంలో 3 లక్షలు, దివ్యాంగుల పింఛన్‌కు 72 వేల దరఖాస్తులు ఉన్నాయి. ఈ భారీ సంఖ్య నుంచి కేవలం 2 లక్షల మంది అత్యంత అర్హులను ఎంపిక చేసేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు త్వరలోనే పటిష్టమైన వడపోత కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించడం ప్రభుత్వానికి కత్తిమీద సాములా మారింది.



## సర్దార్ సర్వాయి పాపన్న నేటి యువతకు స్పూర్తి డా చంద్రశేఖర్ గౌడ్



**జగిత్యాల ఏప్రిల్ 2 (ప్రజా మంటలు)** :సర్దార్ సర్వాయి పాపన్న నేటి యువతకు స్పూర్తి అని జిల్లా గ్రంధాలే మాజీ చైర్మన్ డా చంద్రశేఖర్ గౌడ్ అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 317 వ వర్ధంతి సందర్భంగా జగిత్యాల పట్టణంలోని గొల్లపెల్లి రోడ్ బైపాస్ దారిలో ఉన్న విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు డా. చంద్రశేఖర్ గౌడ్ ఈ కార్యక్రమంలో పంజాల తిరుపతి గౌడ్ , గొల్లపల్లి నర్సయ్య గౌడ్,కొత్తకొండ గంగాధర్ గౌడ్,గొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్,గొల్లపల్లి ప్రసాద్ గౌడ్,గొల్లపల్లి నాగరాజు గౌడ్,బుర్ర శివ గౌడ్,కరబూజ ధర్మేంధర్ గౌడ్, గార్లు మరియు జిల్లా గౌడ సంఘం పెద్దలు, కులస్తులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో ఘోర రోడ్డు ప్రమాదం ముగ్గురు వ్యక్తులు మృతి

### ఆటోలో ప్రయాణిస్తున్న 8 మందికి గాయాలు

**గొల్లపల్లి ఏప్రిల్ 02ప్రజా మంటలు** :ధర్మపురి పట్టణ లో చీం 63 రోడ్డుపై భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో బుధవారం అర్ధరాత్రి సమయం లో రోడ్డు ప్రమాదం ధర్మపురి నుండి జగిత్యాల వైపు వెళుతున్న వీం 26 జం 5552 సిమెంట్ లారీ, రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్ పై జగిత్యాల నుండి ధర్మపురికి వస్తున్న ముగ్గురు వ్యక్తులను అతివేగంగా వచ్చి ఢీకొనగా మోటార్ వాహనం పైన ముగ్గురు వ్యక్తులు ఎగిరిపడి అక్కడికక్కడే మృతి చెందారు తర్వాత లారీ డ్రైవర్ లారీని అదే వేగంతో నిర్లక్ష్యంగా ఎడమవైపు తిప్పగా పక్కన వెళ్తున్న ఆటోలో ఉన్న 8 మంది ఆంజనేయ స్వామి భక్తులకు కూడా గాయాలు కాగా బైకుపై మృతిచెందిన బాలుర వివరాలు ధర్మపురి కి చెందిన మాదాసు అమర్నాథ్ (18), అబ్బాపూర్ చెందిన పడాల రిశ్వంత్ (16), రేచపల్లి చెందిన కోల మయాంక్ (15) మృతులు బుధవారం 10 గంటల సమయంలో తన స్నేహితుల వద్దకు పోయి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్ళినారు తిరుగు ప్రయాణంలో లారీ ఢీకొని మృతి చెందారు. మృతులను వెంటనే జగిత్యాల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు లారీ డ్రైవర్ మహారాష్ట్రకు చెందిన సయ్యద్ ఖాసిం బాసుమియ మాదాసు లచ్చన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లుఎస్ఐ,జి మహేష్ తెలిపారు

## పవర్ గ్రిడ్ సీఎండీగా వంశీ రామ మోహన్ బుర్రా

### -హైదరాబాద్ వాసికి కీలక బాధ్యతలు



**సికింద్రాబాద్,ఏప్రిల్ 02 ( ప్రజామంటలు)**: కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మహారత్న సంస్థ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (పవర్ గ్రిడ్) సీఎండీగా హైదరాబాద్ కు చెందిన వంశీ రామ మోహన్ బుర్రా బాధ్యతలు స్వీకరించారు. ఈ పదవికి ముందు ఆయన సంస్థలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్)గా సేవలందించారు.ఇంజినీరింగ్‌లో పట్టభద్రుడైన ఆయనకు ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్‌లో విశేష అనుభవం ఉంది. 1993లో పవర్ గ్రిడ్‌లో చేరిన బుర్రా, విద్యుత్ ప్రసరణ, టెలికాం రంగాల్లో 30 ఏళ్లకు పైగా అనుభవంతో కీలక బాధ్యతలు నిర్వహించారు.రెగ్యులేటరీ వ్యవహారాలు, ప్రాజెక్టు లు, కమర్షియల్ కార్యకలాపాల్లో నైపుణ్యం కలిగిన ఆయన, సంస్థ వ్యూహాత్మక అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. పవర్ గ్రిడ్ టెలిసర్వీసెస్ సీఈఓగా పనిచేసిన సమయంలో టెలికాం వ్యాపార విస్తరణకు తోడ్పాటుతో పాటు తొలి డేటా సెంటర్ ప్రాజెక్ట్ ప్రారంభించారు.డిజిటలైజేషన్, ప్రాజెక్టుల సమర్థ నిర్వహణలో మార్పులు తీసుకువచ్చి సంస్థ పనితీరును మెరుగుపరిచిన ఆయనకు సీఎండీగా బాధ్యతలు అప్పగించారు.ఈసందర్భంగా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..



**గొల్లపల్లి ఏప్రిల్ 02ప్రజా మంటలు** : హనుమాన్ జయంతి సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గొల్లపల్లి మండలం లోని రాఘవపట్నం గ్రామంలోని గుండు హనుమాన్ దేవాలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రిగారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో రూ. 10 లక్షలు నిర్మించిన కళ్యాణ మండపాన్ని సందర్భంగా మంత్రి ప్రారంభించారుగొల్లపల్లి మండలం గంగాదేవి పల్లి గ్రామంలో రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనానికి మంత్రి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని మహిళల కోరగా జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ తో మాట్లాడి వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని మంత్రి ఆదేశించారు ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంధాలయ చైర్మన్ దినేష్, మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్ వైస్ చైర్మన్ రాజిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, సర్పంచ్ ఉప సర్పంచ్ ఆలయ కమిటీ చైర్మన్ హనుమాన్ దీక్షాపరులు మహిళలు నాయకులు యువకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బన్సీలాల్ పేటలో ఘనంగా హనుమాన్ విజయోత్సవాలు



**సికింద్రాబాద్, ఏప్రిల్ 02 ( ప్రజా మంటలు)**:సనత్ నగర్ నియోజకవర్గం బన్సీలాల్‌పేట్ డివిజన్ జబ్బార్ కాంప్లెక్స్ వద్ద హనుమాన్ విజయోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ వైస్ ప్రెసిడెంట్, సనత్‌నగర్ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు హాజరయ్యారు.ద

## అంగన్వాడి భవనాన్ని శంకుస్థాపన చేసిన

### వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్



**గొల్లపల్లి ఏప్రిల్02ప్రజా మంటలు** :గొల్లపల్లి మండలం అగ్గిమల్ల లో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు అగ్గిమల గ్రామంలో అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి సర్పంచ్ కంకణాలు వసంత లక్ష్మణ్ పంచాయతీ పాలకవర్గం ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సట్ట ఎల్లయ్యా సర్పంచులు కొలకాని జలంధర్ మ్యాక స్వామి కాసారపు అరవింద్ గౌడ్ జెల్ల అనిల్ కషా గంగాధర్ ఉపసర్పంచులు తడవేని నరేష్ గురజాల బుచ్చిరెడ్డి ముత్యాల స్వామి నాయకులు రాపల్లి గంగన్న చిర్ర గంగాధర్ కస్తూరి హరికిరన్ చిర్ర దిలీప్ తూర్పతి అంజి చెవులమద్ది గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## గొల్లపల్లి మండల కేంద్రంలో హనుమాన్ జయంతి వేడుకలు



**గొల్లపల్లి ఏప్రిల్02ప్రజా మంటలు** :గొల్లపల్లి మండల కేంద్రంలో హనుమాన్ వాడలో శ్రీ భక్తాంజనేయ స్వామి,మంగలి కుంట బాలాఆంజనేయ, శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయాల్లో అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి ఉత్సవాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి, హనుమాన్ భక్తులు ఆంజనేయ దండకం హనుమాన్ చాలీసా పారాయణం చేశారు భక్తులు మహిళలు హనుమాన్ దీక్ష పరులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదం స్వీకరించి అనంతరం అన్నదాన కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## అర్హులైన దివ్యాంగులందరికీ ప్రభుత్వ సహాయం అందేలా చూడాలి

### -అదనపు కలెక్టర్ బిఎస్ లత



**జగిత్యాల ఏప్రిల్ 2 (ప్రజా మంటలు)** :అర్హులైన దివ్యాంగులకు ప్రభుత్వ సహాయం అందేలా చూడాలని అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు.కలెక్టరేట్‌లో దివ్యాంగుల సహాయ ఉపకరణాల దరఖాస్తుల పరిశీలన జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు అందించే సహాయ ఉపకరణాల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం విజయవంతంగా జరిగింది.2025–26 సంవత్సరానికి గాను ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు మరియు హైబ్రిడ్ వీల్ చైర్స్ తదితర సహాయ ఉపకరణాల కోసం దరఖాస్తు చేసుకున్న బధిర, అంధ మరియు భౌతిక దివ్యాంగుల యొక్క ధృవపత్రాలను, అలాగే లబ్ధిదారులను అధికారులు భౌతికంగా పరిశీలించారు.ఈ కార్యక్రమం తెలంగాణ దివ్యాంగుల జిల్లా స్థాయి కమిటీ చైర్‌పర్సన్ మరియు జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి బి.ఎస్. లత అధ్యక్షతన జరిగింది. ఈ పరిశీలనా ప్రక్రియలో కమిటీ సభ్యులైన ఈ క్రింది అధికారులు పాల్గొన్నారు:జిల్లా విద్యాశాఖాధికారిజిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జిల్లా రవాణా అధికారిజిల్లా సంక్షేమ అధికారులుఅర్హులైన దివ్యాంగులందరికీ పారదర్శకంగా ప్రభుత్వ సహాయం అందేలా ఈ ధృవపత్రాల మరియు భౌతిక పరిశీలనను అధికారులు క్షుణ్ణంగా నిర్వహించారు.

## హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



**జగిత్యాల ఏప్రిల్ 2 (ప్రజా మంటలు)** : రూరల్ మండలం అంతర్గం గ్రామంలో హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా హనుమాన్ ఆలయంలో ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అనంతరం ప్రభుత్వం ద్వారా మంజూరైన హనుమాన్ ఆలయ అభివృద్ధి కి 5 లక్షలు,మడేలేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కి 3లక్షల ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జై శ్రీరామ్ నినాదాలతో హనుమాన్ జయంతి

### ఘనంగా శోభాయాత్ర...



**సికింద్రాబాద్, ఏప్రిల్ 02 ( ప్రజామంటలు )**: హనుమాన్ జయంతి సందర్భంగా నిజాంపేటలో నిర్వహించిన శోభాయాత్రలో భక్తులు భారీగా పాల్గొన్నారు. మహిళలు, పురుషులు, యువకులు "జై శ్రీరామ్" నినాదాలతో రోడ్లపై భక్తి భావాన్ని చాటారు. అనేక వేదికలు( ఏర్పాటు చేసి శోభాయాత్రకు సహకరించిన వారికి నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా నిజాంపేట అధ్యక్షుడు పొట్లకాయల వెంకటేశ్వర్ ముదిరాజ్, ఆర్ఎస్ఎస్ కార్యకర్త రామోజీ నర్సింగ్ రావు ముదిరాజ్, నీరజ ముదిరాజ్, మల్లేష్ గౌడ్, సచిన్ తదితరులు పాల్గొన్నారు. భక్తుల భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతమైంది.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ

### ప్రణాళిక గొప్ప కార్యక్రమం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్




**జగిత్యాల ఏప్రిల్ 2 (ప్రజా మంటలు)** :ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లాలోని జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస గ్రామ పరిధిలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక గ్రామ సభను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా రాష్ట్ర గీతాన్ని ఆలపించి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సందేశాన్ని వినిపించారు. అలాగే వీడియోను ప్రదర్శించారు.అనంతరం ఈ కార్యక్రమంలో గ్రామముకు సంబంధించి వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరించారు.రైతు రుణ మాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాల వివరాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్ బుక్కులు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను గ్రామ ప్రజలకు తెలియజేశారు.అదే విధంగా నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న భోజన పథకం – ఇంటర్మీడియట్ కు విస్తరణ, విభిన్న ప్రతిభావంత ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోటారు వాహనాలు, పంటల వైవిధ్యం, సహజ సేంద్రీయ వ్యవసాయం పథకాలపై అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గ్రామ స్థాయిలోనే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలిపారు.గ్రామ అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పిల్లల విద్యపై దృష్టి పెట్టడం, ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బి. నరేష్, డి.పి.ఆర్.వో పి.నరేష్, తహసీల్దార్ వరందన్, ఎంపిడివో రమా దేవి , గ్రామ సర్పంచ్ శంకరయ్య, వివిధ స్థాయిల ప్రజా ప్రతినిధులు, వివిధ స్థాయిల అధికారులు, గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభల ద్వారా ప్రజల భాగస్వామ్యానికి ప్రాధాన్యం

### చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్



**జగిత్యాల ఏప్రిల్ 2 ( ప్రజా మంటలు)** :"ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ రోజు 43వ వార్డులో నిర్వహించిన వార్డు సభ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, వార్డు సభల ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించి, వార్డు స్థాయి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ఇవి ముఖ్య వేదికగా నిలుస్తున్నాయని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, చేయూత పింఛన్లు, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సన్న బియ్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.కార్యక్రమం ప్రారంభంలో తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని చైర్‌పర్సన్ తెలియజేశారు.సంబంధిత శాఖల ద్వారా ప్రభుత్వ ప్రధాన పథకాలు మరియు సాధనలపై వివరాలు తెలియజేయబడినవి. అదేవిధంగా, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి పేర్లను చదివి వినిపించడం జరిగింది.కార్యక్రమంలో భాగంగా వార్డు స్థాయి సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ హెచ్.ఎం. స్పందన, వార్డు అధికారి ప్రవళిక, అకౌంట్ ఆఫీసర్ గణేష్, టి.పి.ఓ శ్రీనివాస్, ఇతర అధికారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దొంగలు



**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 2 (ప్రజా మంటలు దగ్గుల అశోక్ )** : ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని వర్ష కొండ గ్రామానికి చెందిన నల్ల పోచమ్మ ఆలయంలో 29 /3/ 2026 ఆదివారం రోజున మధ్యాహ్నం అందాల 12 గంటల సమయంలో నల్ల పోచమ్మ గుడికి పూజానంతరం గుడికి తాళం వేసి వచ్చి మరల తేదీ 02/04/2026 గురువారం రోజున ఉదయం అందాద 08:00 గంటలకు పూజ నిమిత్తం వెళ్లగా గుడి తలుపులు పగలగొట్టి గుడి లోపల గల నల్ల పోచమ్మ దేవత విగ్రహం కింద పడి ఉన్నది,మరియు కొంతమేర అట్టి విగ్రహం డామేజ్ అయి ఉండి అట్టి విగ్రహం పైన గల బంగారు మరియు వెండి నగరాలను ఎవరో గుర్తుకు తెలియని వ్యక్తులు దొంగిలించినట్టు అనుమానం ఉన్నదని వర్షకొండ గ్రామానికి చెందిన తాండ్ర పేద్దు ఎ/శీ కర్రన్న,78 సం.లు అనునామే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించనైనది. అని ఎస్ఐ నవీన్ తెలిపారు.

## టీఎన్జీవో మరియు ట్రెసా సంఘాల ఆధ్వర్యంలో

### కొండగట్టులో చలివేంద్రం ఏర్పాటు



**కొండగట్టు ఏప్రిల్ 2 (ప్రజా మంటలు)** :ప్రారంభించిన అదనపు కలెక్టర్ బి.ఎస్.లతభక్తులకు పండ్లు పంపిణీ చేసిన టీఎన్జీవో మరియు ట్రెసా నాయకులు కొండగట్టు దేవస్థానం వద్ద హనుమాన్ జయంతి సందర్భంగా టీఎన్జీవో మరియు ట్రెసా ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి భక్తులకు మంచినీరు,మజ్జిగ మరియు పండ్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి.యస్.లత ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు మంచినీరు, పండ్లు మరియు మజ్జిగ అందించారు. మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు టీఎన్జీవో ఉద్యోగులను మరియు ట్రెస్సా ఉద్యోగులను అడిషనల్ కలెక్టర్ అభినందించారు. జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.మధుసూదన్ కార్యక్రమానికి విచ్చేసి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు ఉద్యోగ సంఘ నాయకుల ను అభినందించారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు ట్రెస్సా జిల్లా అధ్యక్షులు ఎండి. వకీల్ ఆధ్వర్యంలో నాయకులు మరియు ఉద్యోగులు పాల్గొని భక్తులకు చలివేంద్రం ద్వారా సేవా కార్యక్రమాలు అందించారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99

### ప్రత్యేక గ్రామసభ ప్రణాళిక కార్యక్రమం



**గొల్లపల్లి ఏప్రిల్ 2 (ప్రజా మంటలు)** :ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం గొల్లపల్లి మండల కేంద్రంలో పంచాయతీ ఆవరణలో ప్రత్యేక గ్రామ సభను ఏర్పాటు చేశారుఈ సందర్భంగా ముందుగా రాష్ట్ర గీతాన్ని ఆలపించి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని వినిపించారు. అలాగే వీడియోను ప్రదర్శించారు గ్రామలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి క్షుణ్ణంగా వివరించారు అనంతరం సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి మాట్లాడుతూరైతు రుణ మాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాల వివరాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్ బుక్కులు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను గ్రామ ప్రజలకు తెలియజేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గ్రామ స్థాయిలోనే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలిపారు.గ్రామ అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, విద్యపై దృష్టి పెట్టడం, ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుచ్చిరెడ్డి వార్డు సభ్యులు ఎంపిడివో రవీందర్, విద్యుత్ ఏఈ అంగన్వాడి టీచర్స్ ఏఎన్ఎం ఆశ వర్కర్లు మహిళా సంఘాల సిఏలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారం తో

### గ్రామం అభివృద్ధి చెందుతోంది

### గ్రామ సర్పంచ్ ఎల్పుగొండ కొమురమ్మ రవీందర్



**సిద్దిపేట జిల్లా** :అక్కన్నపేట్ మండలం మోత్కులపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా గ్రామ సభ నిర్వహణ గ్రామ సర్పంచ్ ఎల్పుగొండ కొమురమ్మ రవీందర్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ప్రారంభంలో తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించడంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కొమురమ్మ రవీందర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి జరుగుతోందని తెలిపారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, స్వశక్తి సంఘాలకు వడ్డీ లేని రుణాలు, రుణమాఫీ, గృహ జ్యోతి, ఇందిరమ్మ చీరలు, ఉచిత బస్సు వంటి పథకాల గురించి వివరించారు.అదేవిధంగా మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో గ్రామం అభివృద్ధి చెందుతోందని తెలిపారు. గ్రామంలో కోతులు, కుక్కలు, సమస్యను అరికట్టాలని ప్రజలు తీర్మానించారు. అలాగే కరెంట్ స్తంభాలు లేని ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని, సీసీ రోడ్లు కోసం తీర్మానాలు ఆమోదించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కలిపాక అశోక్ ,వార్డు సభ్యులు ,ఇంచార్జ్ ఆఫీసర్ టీ ఏ వినోద్ , గ్రామ కార్యదర్శి రవీందర్ , స్కూల్ హెచ్ ఎం శంకర్ ,సి ఏ రేణుక ,నాయకులు, ప్రజలు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే వార్డు సమస్యలు తెలుసుకోవచ్చు

### మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి







**జగిత్యాల ఏప్రిల్ 2 (ప్రజా మంటలు)** :"ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ రోజు 40వ వార్డులో నిర్వహించిన వార్డు సభ కార్యక్రమంలో హాజరై ఆయన మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, వార్డు సభల ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించి, వార్డు స్థాయి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ఇవి ముఖ్య వేదికగా నిలుస్తున్నాయని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, పింఛన్లు, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సన్న బియ్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా వార్డు స్థాయి సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## భవిష్యత్తు తరాల రక్షణకోసమే గిరిప్రదక్షిణ

### -శ్రీ శ్రీ శ్రీ సురేష్ ఆత్మారాం మహారాజ్ జీ



**జగిత్యాల ఏప్రిల్2(ప్రజామంటలు)** : జగిత్యాల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ కొండగట్టులో ప్రతీ పౌర్ణమి రోజున నిర్వహించే 39వ గిరిప్రదక్షిణ కార్యక్రమం గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతీ పౌర్ణమి రోజున గిరిప్రదక్షిణ చేయాలనే సంకల్పంతో 2023 ఫిబ్రవరి 5న మాఘ పౌర్ణమి రోజున ప్రారంభమైన ఈ ఆధ్యాత్మిక గిరిప్రదక్షిణ పాదయాత్ర నిరాటకంగా కొనసాగుతోంది. గురువారం పౌర్ణమి, శ్రీహనుమాన్ చిన్న జయంతి కావడంతో మాలధారణ శ్రీహనుమాన్ దీక్ష స్వాములు, భక్తులతో కొండగట్టు కిక్కిరిసి పోయింది. ఉ సందర్భంగా నిర్వహించిన 39,వ గిరిప్రదక్షిణను శ్రీశ్రీశ్రీ సురేష్ ఆత్మరామ్ మహారాజ్ గారు ఉదయం 5.30గంటలకు ప్రారంబించారు. ఈ సందర్భంగా మహారాజ్ మాట్లాడుతూ ఉదయం నాలుగు గంటలకే భక్తులు గిరిప్రదక్షిణ చేస్తున్నారని, హిందువులు వారి జాగ్రత్త భవిష్యత్తు తరాల రక్షణకోసమే కలిసి ఒకటిగా నడుస్తున్నారని, దీనితో సనాతన ధర్మానికి, దేశానికి మేలు, భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుందని, హిందువుల కులాలకు, రాజకీయాలకు ఆతీతంగా ఐక్యత తో ధర్మ పరిరక్షణలో భాగస్వాములు కావాలని అన్నారు. చిరంజీవి, అనంతశక్తిశాలి అయిన శ్రీఆంజనేయ స్వామి కృప భక్తులపై ఎల్లప్పుడూ ఉండి, వారిలో ఆవహించి దేశరక్షణతో పాటు సనాతన ధర్మ పరిరక్షణ గావించాలని కోరారు. గిరిప్రదక్షిణ మధ్యలో జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారికి రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖా అధ్యక్షులు వేల్పుల స్వామియాదవ్ శ్రీ ఆంజనేయ స్వామి లడ్డూ ప్రసాదం అందజేసి శ్రీహనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిప్రదక్షిణ, పాదయాత్రల వలన ఆధ్యాత్మిక భావన పెరగడంతో పాటు, స్వామివారి అనుగ్రహంతో సకల సత్ సంకల్పాలు నెరవేరుతాయని, ఆరోగ్యపరంగా కూడా ఎంతో శ్రేయోదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.వో చంద్రశేఖర్ రెడ్డి, రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, టీజీయూఎస్ జిల్లా అధ్యక్షులు నూనావత్ రాజు, రామిడి సురేందర్, గుండేటి రాకేష్ వేలాది మంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి బిల్లు ఆమోదంపై కూటమి మంత్రులు

**అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదంపై హర్షం వ్యక్తం చేసిన కూటమి మంత్రులు**

**బిల్లును ఆమోదింపజేసినందుకు ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షా, లోక్‌సభ ఎంపీలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు**



అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదంపై కూటమి మంత్రులు హర్షం వ్యక్తం చేశారు. రాజధాని అమరావతి బిల్లును ఆమోదింపజేసినందుకు ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షా, లోక్‌సభ ఎంపీలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలానే అమరావతిపై జగన్ వ్యాఖ్యలు, లోక్‌సభలో వైఎస్సార్సీపీ ఎంపీల తీరుపై మంత్రులు మండిపడ్డారు. అమరావతిపై జగన్ వ్యాఖ్యల పట్ల మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత లభిస్తున్న తరుణంలో జగన్ వెన్నులో వణుకు మొదలైందన్నారు. తాడేపల్లి ప్యాలెస్‌లో జగన్ మద్దతిస్తే లోక్‌సభలో వైఎస్సార్సీపీ సభ్యులు వ్యతిరేకించారని విమర్శించారు. అమరావతి రాజధానితో ప్రజల కలల సాకారానికి సీఎం చంద్రబాబు కృషి చేశారని తెలిపారు. భవ్య రాజధాని అమరావతి ఆవిష్కారాన్ని కుట్రలు, దుష్ప్రచారంతో జగన్ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. వినాశకర, విధ్వంసకర చర్యల్ని అడ్డుకోవడానికే పార్లమెంటు చట్టం ద్వారా రాజధాని అమరావతికి శాశ్వతత్వం చేసినట్లు చెప్పారు. అమరావతి బిల్లును ఆమోదింపజేసినందుకు ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షాకు ధన్యవాదాలు తెలిపారు. బిల్లుకు మద్దతు తెలిపిన పలు పార్టీలకు కూడా ధన్యవాదాలు తెలిపారు.

**జగన్‌కు మతి భ్రమించింది:** గత ఎన్నికల్లో 11 సీట్లు మాత్రమే ఇచ్చారని రాష్ట్ర ప్రజలపై వైఎస్సార్సీపీ కక్ష కట్టిందని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ధ్వజమెత్తారు. అందుకే అమరావతి రాజధాని అంశంపై లోక్‌సభ నుంచి వాకౌట్ చేశారన్నారు. జగన్‌కు మతి భ్రమించిందని అందుకే రాష్ట్ర రాజధానిపై రోజుకో మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. అధికారం వచ్చిన తర్వాత రాజధానిపై మూడు ముక్కలాట ఆడారని దుయ్యబట్టారు. గత ఎన్నికల్లో ఓడిన తర్వాత నాగార్జున వర్శిటీ వద్ద పెడితే సరిపోతుందన్నారని మళ్లీ ఇప్పుడు మవిగన్ అంటూ కొత్త పల్లవి అందుకున్నారని మండిపడ్డారు. ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని అవమానిస్తూ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని మంత్రి మండిపడ్డారు. అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదంపై మంత్రులు కొలుసు పార్థసారథి, సవితలు హర్షం వ్యక్తం చేసారు. మన తెలుగువారంతా సగర్వంగా నా రాజధాని అమరావతి అని చెప్పుకునేందుకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఒక చారిత్రాత్మక ఘట్టమని పార్థసారథి అన్నారు. 5 కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలను ప్రతిబింబించే రాజధాని అమరావతి బిల్లుకు లోక్ సభ ఏక్రగీవంగా ఆమోదం తెలపడం తెలుగువారి పట్ల కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఇకపై ఒక్క ఇంచు కూడా కదిలించలేరు: ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇవాళ చారిత్రాత్మక రోజని మంత్రి సవిత వ్యాఖ్యానించారు. అమరావతి చట్టబద్ధత బిల్లుకు సహకరించిన పీఎం మోడి, కేంద్రమంత్రి అమిత్ షా, లోక్‌సభకు ధన్యవాదాలు తెలిపారు. అమరావతికి జగన్ వ్యతిరేకి అని మరోసారి రుజువైందని కన్నతల్లికి, జన్మభూమికి మోసం చేయడం జగన్‌కు అలవాటే అని మండిపడ్డారు. అమరావతి కోసం దీర్ఘకాలంగా పోరాడి విజయం సాధించిన రైతులందరికీ మంత్రి రాంప్రసాద్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వారి త్యాగం, పట్టుదల వల్లే ఈ చారిత్రాత్మక ఘట్టం సాకారం అయిందన్నారు. రాష్ట్ర రాజధానిగా అమరావతి అజేయం ఇకపై ఎవరూ ఒక్క ఇంచు కూడా కదిలించలేరని స్పష్టం చేశారు. ఆంధ్రుల ఆశ, శ్వాస అయిన అమరావతికి పార్లమెంట్ ఆమోదం చారిత్రాత్మకమని మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి వ్యాఖ్యానించారు. దీనికి కృషి చేసిన సీఎం చంద్రబాబుకి, సహకరించిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి బిల్లును వ్యతిరేకిస్తూ బాయ్ కాట్ చేసినందుకు వైఎస్సార్సీపీ ఎంపీలు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్ర ద్రోహులుగా చరిత్రలో మిగిలిపోతారని హెచ్చరించారు. పులివెందుల పులకేసి జగన్‌కి రాజధానిపై మాట్లాడే నైతిక అర్హత లేదని ధ్వజమెత్తారు. మాట తప్పడం, మడమ తిప్పడం తప్ప జగన్ కి పాలన గురించి, రాజధాని గురించి ఏం తెలుసని ప్రశ్నించారు. నదీ తీరాన విలసిల్లిన అమరావతిని రాజధానిగా ఏర్పాటు చేసిన సీఎం చంద్రబాబు ఆలోచన విధానం అమోఘమని అన్నారు. ఇక అమరావతిని కదల్చడం జగన్ తరం కాదని స్పష్టం చేశారు.

**భావోద్వేగానికి గురి చేసింది:** ఆంధ్రుల ఏకైక, శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించడంపై మంత్రులు బీసీ జనార్థన్ రెడ్డి, కొల్లు రవీంద్రలు హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతి బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలపడం భావోద్వేగానికి గురి చేసిందని వ్యాఖ్యానించారు. అమరావతికి మద్దతు తెలిపిన కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ, లోక్‌సభ ఎంపీలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో అమరావతి అద్భుత రాజధాని నిర్మాణానికి మార్గం సుగమమైందన్నారు. దేశమంతా అమరావతికి మద్దతుగా నిలిచిన క్షణం, వైఎస్సార్సీపీ వ్యతిరేకిస్తూ వాకౌట్ చేయడం ఆ పార్టీ అహంకారానికి నిదర్శనమని దుయ్యబట్టారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్, కూటమి పెద్దల సమన్వయంతోనే దేశంలో తొలి చట్టబద్ధత కలిగిన రాజధానిగా ఆంధ్రప్రదేశ్ అవతరించబోతుండటం ఆనందకరమన్నారు.

# రాజధానిపై జగన్ కొత్తరాగం

**ప్లాన్-బీ పేరిట తెరపైకి 'మవిగన్'**

**రాజధానికి ప్లాన్ బీ పేరిట జగన్ కీలక వ్యాఖ్యలు**

**అమరావతికి బదులుగా జగన్ కొత్త రాజధాని ప్రతిపాదన**

**మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాన్ని రాజధానిగా చేయాలన్న జగన్**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిపై ఇన్నాళ్లు మూడు ముక్కలాట ఆడిన జగన్ ఇప్పుడు మరో కొత్త గానం అందుకున్నారు. అమరావతికి బదులుగా రాజధానిగా 'మవిగన్ (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు)' పేరును ప్రతిపాదించారు. ప్లాన్-బీ కింద మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాన్ని రాజధాని చేయాలన్నారు. వీటి పేర్ల నుంచి ఒక్కో అక్షరం తీసుకుని రాజధాని పేరు 'మవిగన్' పెట్టాలని సూచించారు. మచిలీపట్నం- విజయవాడ-గుంటూరు మధ్యనున్న 110 కి.మీ.ల జాతీయ రహదారికి రెండువైపులా ఉన్న ప్రాంతాన్ని రాష్ట్ర రాజధాని ప్రాంతంగా "మావిగన్" పేరుతో ప్రకటించాలని మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు జగన్ డిమాండ్ చేశారు. "మచిలీపట్నంలోని ఎంఏ, విజయవాడలో వీఐ, గుంటూరులో జీయూఎన్ ఇలా తొలి ఆంగ్ల అక్షరాలను కలిపి 'మావిగన్' అని పేరు పెట్టండి. గన్ అంటే మీకు నచ్చదు, జగన్ గుర్తుకొస్తాడనుకుంటే వేరే పేరు పెట్టండి, విజయవాడలో 20 లక్షలు, గుంటూరులో 10 లక్షలు, మచిలీపట్నంలో 4లక్షలు మొత్తమ్మీద 35లక్షల మంది జనాభా ఉన్న ఈ ప్రదేశంలో ఖర్చు పెడితే అది మహానగరంగా, గ్రోత్ ఇంజిన్‌గా ఎదుగుతుంది" అని జగన్ పేర్కొన్నారు.

**అసెంబ్లీలో మళ్లీ సవరణ చేయలేరా :** తమ హయాంలో చేసిన మూడు రాజధానులను ఈ ప్రభుత్వం రద్దు చేసింది కాబట్టి, తాము ఇచ్చిన ఈ ప్లాన్-బి 'మావిగన్'ను అమలు చేయాలన్నారు. బుధవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అమరావతిపై అసెంబ్లీలో చేసిన తీర్మానం డ్రామా అని విమర్శించారు. "భవిష్యత్తులోనూ రాజధానిని ఎవరూ మార్చకుండా చట్టం తెస్తున్నామని చంద్రబాబు చెబుతున్నారు అసెంబ్లీలో వీళ్లు చేయగా లేనిది, అదే అసెంబ్లీలో మళ్లీ సవరణ చేయలేరా? చట్ట సవరణల గురించి తెలిసి కూడా తానేదో కొత్తగా, విప్లవాత్మకంగా తీసుకువస్తున్నట్లు చంద్రబాబు బిల్డప్ ఇచ్చారు" అని వ్యాఖ్యానించారు.

**దేశానికి మాత్రమే రాజధాని ఉంటుంది :** దేశానికి మాత్రమే రాజధాని అని ఉంటుంది తప్ప, రాష్ట్రాలకు రాజధాని గురించి రాజ్యాంగంలో ఎక్కడా లేదని జగన్ అన్నారు. "రాష్ట్రాల రాజధానుల నిర్ణయం పూర్తిగా ఆయా రాష్ట్రాలదే. ఇదే విషయాన్ని గతంలో ఏపీ హైకోర్టులో కేంద్రం సమర్పించిన అఫిడవిట్‌లోనూ పేర్కొంది. ఉత్తరాఖండ్, ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలను ఏర్పాటు చేసినపుడు వాటికి రాజధానులను కేంద్రం నిర్ణయించలేదేం? ఆయా రాష్ట్రాలే నిర్ణయించుకున్నాయి" అని జగన్ చెప్పారు.

**అప్పుడు అలా, ఇప్పుడు ఇలా :** గతంలో వైఎస్ జగన్ అమరావతి రాజధాని విషయంలో వైరుధ్య వ్యాఖ్యలు చేశారు. 2014లో ప్రతిపక్ష నేతగా అమరావతికి మద్దతు తెలిపినప్పటికీ, 2019లో ముఖ్యమంత్రి అయ్యాక, అమరావతి నిర్మాణం ఆర్థికంగా సాధ్యం కాదని, ఇది 'ఇన్సైడర్ ట్రేడింగ్'కు పాల్పడేలా ఉందని విమర్శించారు. అలాగే అమరావతి నిర్మాణానికి లక్షల కోట్ల రూపాయలు అవసరమవుతాయని, ఇది సాధ్యం కాదని ఆయన పలుమార్లు పేర్కొన్నారు. అదేవిధంగా అమరావతిలో రైతుల నుంచి సేకరించిన భూములలో అక్రమాలు జరిగాయని, అక్కడ మౌలిక సదుపాయాల కల్పనలో విఫలమయ్యారని విమర్శించారు. కానీ 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ అమరావతిలో అక్రమాలు జరిగినట్టు ఎక్కడా నిరూపించలేకపోయారు.

**తెరపైకి మూడు రాజధానుల ప్రతిపాద :** దీనివల్ల అమరావతిని రాజధానిగా కాకుండా, మూడు రాజధానుల ప్రతిపాదనను తెచ్చారు. అనంతరం పాలనా వికేంద్రీకరణ పేరుతో విశాఖపట్నం (పరిపాలన), అమరావతి (శాసనసభ), కర్నూలు (న్యాయవ్యవస్థ) లతో మూడు రాజధానుల విధానాన్ని తీసుకువచ్చారు. అమరావతిని కేవలం ఒకే ప్రాంతానికి పరిమితం కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి జరగాలని జగన్ వాదించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతిని ఏకైక రాజధానిగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేసింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరాతినే అని అసెంబ్లీలో తీర్మానం చేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు నేడు లోక్‌సభ ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర రాజధానిపై మరో కొత్త గానం అందుకున్నారు. అమరావతికి బదులుగా రాజధానిగా మవిగన్ పేరును ప్రతిపాదించారు.

**సభ నుంచి వాకౌట్ చేసిన వైఎస్సార్సీపీ :** ఈ అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంటులో అన్నీ పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించినా వైఎస్సార్సీపీ మాత్రం వ్యతిరేకించింది. బిల్లును వ్యతిరేకిస్తూ సభ నుంచి వాకౌట్ చేసింది. అమరావతికి వ్యతిరేకం కాదంటూనే బిల్లును వైఎస్సార్సీపీ వ్యతిరేకించింది. అమవాతికి బిల్లుపై పార్లమెంటులో వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి మాట్లాడుతూ, "అమరావతికి మేము వ్యతిరేకం కాదు. అమరావతి అనే పేరు మాత్రమే కాదు, రైతులకు ఏం చేస్తున్నారో స్పష్టంగా చెప్పాలి. రైతులకు ప్లాట్లు ఎప్పుడు ఇస్తారో కూడా చెప్పాలి. రైతుల నుంచి 34 వేల ఎకరాలు తీసుకున్నారు. అమరావతిపై 2014-19 మధ్య చంద్రబాబు రూ.15 వేల కోట్లే ఖర్చు చేశారు. రైతులకు ఇచ్చిన హామీలు చంద్రబాబు నెరవేర్చలేదు. ఒక్క ప్లాటు కూడా అమరావతి రైతులకు చంద్రబాబు ఇవ్వలేదు. అమరావతి రైతుల వేదన చంద్రబాబుకు పట్టట్లేదు. రైతులకు ఇచ్చిన హామీలు ఎప్పుడు నెరవేరుస్తారు? 50 వేల ఎకరాలు ఉండగా మరో 50 వేల ఎకరాలు కావాలంటున్నారు. కోల్‌కతా కేవలం 51 వేల ఎకరాల్లోనే ఉంది. దిల్లీ కేవలం 15 వేల ఎకరాల్లోనే ఉంది. రాజధాని విషయంలో చంద్రబాబుకు స్పష్టత లేదు. అమరావతికి అదనపు భూసేకరణ అవసరం ఏంటని ప్రశ్నిస్తున్నాం" అని మిథున్‌రెడ్డి అన్నారు.

# నిర్మాణ రంగంపై 'పశ్చిమాసియా' బాంబ్



పశ్చిమాసియా యుద్ధ ప్రభావం నిర్మాణ రంగంపై పడుతోంది. ముడి చమురు సరఫరాలో అంతరాయం వల్ల సిమెంట్, స్టీల్ ధరలు పెరుగుతున్నాయి. పెట్రో ఉత్పత్తుల భారం వల్ల సిమెంట్ ఉత్పత్తి వ్యయం పెరుగుతోందని కంపెనీలు చెబుతున్నాయి. స్టీల్ ధర సైతం ఇప్పటికే 20 శాతానికి పైగా పెరిగింది. సిమెంట్ కంపెనీలు కూడా ధరలను పెంచి విక్రయిస్తున్నాయి. దీనివల్ల నిర్మాణ రంగంపై అదనపు భారం పడుతోంది.

**పెరిగిన సిమెంట్ ధరలు :** పశ్చిమాసియా యుద్ధం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా చమురు కొరత తలెత్తింది. ప్రపంచ అవసరాల్లో 20 శాతం చమురు హర్మూజ్ జలసంధి మీదుగానే రవాణా అవుతోంది. ప్రస్తుతం నౌకలు పూర్తి స్థాయిలో రాకపోవడంతో వాణిజ్య, పరిశ్రమల సిలిండర్లపై అత్యధిక ప్రభావం పడింది. అంతేకాకుండా సిమెంట్ పరిశ్రమలో ఉపయోగించే పెట్రో ఉత్పత్తుల భారం పెరిగింది. దీనివల్ల 50 కేజీల సిమెంట్ బస్తాపై గరిష్టంగా రూ.80 వరకు పెరిగింది. ఫ్యూయెల్‌తో పాటు ప్యాకింక్ ధరపై ప్రభావం పడటం వల్ల ధరలు పెరిగాయి. పాలిమర్ కొరత వల్ల బ్యాగుల ఉత్పత్తి భారం పెరుగుతోంది.

**సామాన్యుడిపై ధరాభారం :** ఇంటి నిర్మాణంలో సిమెంట్ ఖర్చు 5 నుంచి 10 శాతం వరకు ఉంటుంది. ఈ ధర పెరిగితే ఇంటి ఖర్చుపై ప్రభావం పడుతుంది. సిమెంట్, స్టీల్, ఇసుక వల్ల నిర్మాణ ధరలు తడిసి మోపడవుతున్నాయి. ఇప్పటికే తాపీ మేస్త్రీలు, కూలీల ధరలు పెరిగాయి. ముడి సరుకు ధరలు పెరగడం వల్ల సిమెంట్, స్టీల్ ధరలు పెరుగుతున్నాయి. స్టీల్ ధరలు టన్నుకు రూ.20 వేలకు పైగా పెరిగినట్లు బిల్డర్లు చెబుతున్నారు. డిమాండ్‌కు తోడు ఉత్పత్తి, సరఫరాలో ఖర్చు పెరగడంతో ధరలు పెరిగాయని కాంట్రాక్టర్లు వాపోతున్నారు. యుద్ధం ముగిస్తే ముడి చమురు సరఫరా యథావిధిగా కొనసాగుతుంది. ఉత్పత్తి వ్యయం, రవాణా ఖర్చులు తగ్గితే సిమెంట్, స్టీల్ కంపెనీలు సైతం ధరలను తగ్గించే అవకాశం ఉంటుంది.

**ఓ వ్యక్తి ఆవేదన ఇది :** 'సిమెంట్ ధర ఇప్పటికే రూ.80 పెంచారు. దీంతో రూ.370, రూ.400 వరకు ఖర్చు చేసి కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఈ ధరలు ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయి. స్టీల్ రేటు రూ.ఐదు వేలు పెంచారు. ఈ యుద్ధం అంత త్వరగా ముగిసేటట్లు లేదు. ఇలాగే రెండు మూడు నెలలు కొనసాగితే మా బతుకులు చాలా ఘోరంగా తయారవుతాయి. అందువల్ల అధికారులు తగిన విధంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాం' అని ఓ వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశారు. "భవన నిర్మాణ పనిలో కూడా ఏమీ మిగలట్లేదు. ఇసుక, సిమెంట్, ఇటుక, కూలీల ఖర్చు పెరిగిపోయింది. చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఓనర్‌ను అడిగితే ఈ రేట్ ఉందని చెబుతున్నారు. ఇలా ధరలు పెంచుకుంటూపోతే మధ్య తరగతి వారం మేం ఎలా బతకాలి."-నిర్మాణ గుత్తేదారుడు

**గ్యాస్‌పై యుద్ధ ప్రభావం :** పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో ప్రపంచమంతా సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా వాణిజ్యపరమైన ఆంక్షలు కారణంగా ఇంధనం, ఇతర సరకుల రవాణాకు తీవ్ర ఆటంకం ఏర్పడటం వల్ల సరకుల కొరత ఏర్పడుతుంది. దీని ప్రభావంతో సిలిండర్, వంటనూనెల ధరలు పెరిగి సామాన్యుడికి భారంగా మారుతున్నాయి. రానున్న రోజుల్లో పెట్రోల్, డీజిల్ ధరలు మరింత పెరిగే అవకాశాలున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. తగిన నిల్వలు ఉన్నాయని ప్రభుత్వం భరోసా ఇస్తున్నప్పటికీ యుద్ధం ప్రభావం కొంత వరకు కనిపిస్తోంది.

## విద్యుత్ షాక్‌తో మరణిస్తే అందించే పరిహారం పెంపు

**ప్రమాదం జరిగిన 2 నెలల్లోపు చెల్లింపులు!**

**కరెంట్ షాక్‌తో మరణిస్తే రూ.8 లక్షల పరిహారం**

**ఇప్పటి దాకా ఈ పరిహారం రూ.5 లక్షలే**

**విద్యుత్ నియంత్రణ మండలి ఆదేశాలు**

**2026-27 ఆర్థిక ఏడాదికి పాత కరెంటు ఛార్జీలే వర్తింపు**



ప్రస్తుతం కరెంట్ షాక్ ప్రమాదంలో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందించే వారు. అయితే విద్యుత్ నియంత్రణ మండలి ఇప్పుడు దాన్ని రూ.8 లక్షలకు పెంచాలని విద్యుత్ పంపిణీ సంస్థలను ఆదేశించింది. ఇది ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమల్లోకి రావాలని సూచించింది. అంతేకాకుండా విద్యుత్ ప్రమాదం వినియోగదారుని నిర్లక్ష్యం వల్ల సంభవించినప్పటికీ ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేసింది. ప్రమాదం జరిగిన రెండు నెలల్లోపు పరిహారం చెల్లించకపోతే డిస్కంలో జాప్యానికి గల కారణాన్ని తెలిపాలని బుధవారం జారీ చేసిన టారిఫ్ ఆదేశాలలో స్పష్టం చేసింది. అదనంగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి కూడా ప్రస్తుత విద్యుత్ టారిఫ్‌లలో ఎటువంటి మార్పు ఉండదని ప్రకటించింది. వినియోగదారులకు అందించే సేవలను మెరుగుపరిచే లక్ష్యంతో డిస్కంలకు పలు మార్గదర్శకాలను కూడా జారీ చేసింది.

**ముఖ్యాంశాలు ఇలా :**

2022-23, 2023-24లలో ఈఆర్సీ మొదట అనుమతించిన దానికన్నా ఇప్పుడు అదనంగా రూ.7,635 కోట్ల వ్యయం పెరిగినందున ఈ మేరకు ట్రూఅప్ ఛార్జీలకు ఈఆర్సీ ఆమోదం తెలిపింది. కానీ ఈ డబ్బును కరెంటు బిల్లుల ద్వారా వసూలుకు అనుమతించవద్దని, తామే ఒక నిర్ణయం తీసుకుని తర్వాత చెపుతామని తెలంగాణ ప్రభుత్వం ఈఆర్సీకి తెలిపింది. ప్రస్తుతం రైతు డిస్కం ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతున్నందున, అది ముగిసేవరకు ఈ రూ.7,635 కోట్ల ట్రూఅప్ ఛార్జీలపై నిర్ణయం వాయిదా వేసినట్లు ఈఆర్సీ పేర్కొంది. అనుమతి తీసుకున్న లోడు కన్నా అదనంగా కరెంటు వినియోగించే హైటెన్షన్ వినియోగదారుల నుంచి అదనపు డబ్బు వసూలు చేయడాన్ని సమర్థిస్తూనే, వారికి అవగాహన కల్పించకుండా తక్షణమే అమల్లోకి తెచ్చినందున మొదటి రెండు నెలలు వసూలు చేసిన అదనపు బిల్లును తిరిగివ్వాలని డిస్కంలను ఆదేశించింది. వచ్చే ఆరు నెలల బిల్లుల్లో ఆ మొత్తాన్ని సర్దుబాటు చేయాలని స్పష్టం చేసింది. భవనాల పైకప్పుపై ఏర్పాటు చేసుకున్న సోలార్ విద్యుత్ ప్లాంటు నుంచి వచ్చే కరెంటు కన్నా అదనపు యూనిట్లు వాడుకుంటే మరిన్ని రేట్ల శ్లాబుల ప్రకారం డిస్కంలు ప్రస్తుతం బిల్లు వసూలు చేస్తున్నాయి. ఇలా అదనంగా వసూలు చేసిన డబ్బును మరో మూడు నెలల కరెంటు బిల్లులో వెనక్కి ఇవ్వాలి. ఈ సంవత్సరం మొత్తం అన్ని వ్యయాలు కలిపి రూ.72,996 కోట్లు అవుతాయని డిస్కంలు తెలపగా రూ.64,950.72 కోట్లకే అనుమతించింది. ఈ ఏడాది మొత్తం కరెంటు కొనుగోలు వ్యయం రూ.54,567 కోట్లకు అనుమతించాలని రెండు డిస్కంలు కోరగా విచారణ అనంతరం రూ.49,230 కోట్లకే ఈఆర్సీ ఆమోదం పేర్కొంది. కొత్త ఆర్థిక ఏడాదిలో ఉత్తర, దక్షిణ డిస్కంల ఆదాయ, వ్యయాల మధ్య లోటు రూ.15,105.91 కోట్లు ఉంటుందని ఈఆర్సీ తెలిపింది. రాష్ట్రం ప్రభుత్వం రూ.14 వేల కోట్లను అందించడానికి అంగీకరించినట్లు వివరించింది. మిగిలిన డబ్బును డిస్కంల రెగ్యులేటరీ ఎసెట్ కింద పరిగణించాలని సూచించింది.

**కరెంటు వద్ద జర జాగ్రత్త :**

గ్రామీణ ప్రాంతాల్లో రైతన్నలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యుత్ సిబ్బంది చేయాల్సిన పనులు సొంతంగా వేసేందుకు ప్రయత్నించకూడదు.

వ్యవసాయ పంపు సెట్లకు తప్పనిసరిగా ఎర్తింగ్ ఉండాలి. తీగలను వదులుగా నేలపై ఉంచకూడదు. కర్రలతో కాకుండా పక్కాగా స్తంభాలు వేసుకోవాలి.

పంపుసెట్లకు సరైన ఫ్యూజులను ఏర్పరచుకోవాలి. స్విచ్ బోర్డులోకి నీరు పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అడవి జంతువుల నుంచి పంటలను రక్షించుకునేందుకు పొలం చుట్టూ విద్యుత్తు కంచె ఏర్పాటు చేయడం అనేది చాలా ప్రమాదకరం. చెట్ల మధ్య నుంచి వెళ్తున్న విద్యుత్తు తీగల పట్ల జాగ్రత్తగా ఉండాలి. ఇక వర్షాకాలంలో అయితే మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. తీగలు వెళ్లిన చెట్లను తాకూడదు.

## పచ్చని కాపురంలో రెండో పెళ్లి చిచ్చు

**ఇద్దరు పిల్లలను చంపి మొదటి భార్య ఆత్మహత్య**

**కూకట్‌పల్లిలోని ఖైత్లాపూర్‌లో పచ్చని కాపురంలో రెండో పెళ్లి చిచ్చు**

**భర్త వేధింపులకు తాళలేని మొదటి భార్య స్రవంతి ఇద్దరు పిల్లలతో ఆత్మహత్య**

**ఉపాధి కోసం హైదరాబాద్ వచ్చిన కుటుంబం**

పచ్చని కాపురంలో రెండో పెళ్లి చిచ్చురేపింది. భర్త వేధింపులకు తాళలేని మొదటి భార్య పన్నెండేళ్ల లోపున్న తన ఇద్దరు కుమారులకు ఉరేసి తానూ ఆత్మహత్యకు పాల్పడింది. హైదరాబాద్ ఖైత్లాపూర్‌లో జరిగిన ఈ దారుణ ఘటన కలకలం రేపింది. భర్తను అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**పోలీసుల వివరాల ప్రకారం :** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఎల్లయ్యగూడెంలోని మాణిక్యం తండాకు చెందిన బోడ ప్రవీణ్ అదే పంచాయతీలోని పదహారు చింతల తండా నివాసి బానోతు స్రవంతిని పదిహేనేళ్ల క్రితం ప్రేమవివాహం చేసుకున్నాడు. ప్రస్తుతం కూకట్‌పల్లిలోని ఖైత్లాపూర్‌ను ఆనుకుని ఉన్న రాఘవేంద్ర సొసైటీలో నివాసం ఉంటున్నారు. వీరికి పన్నెండేళ్ల కార్తీక్, పదేళ్ల కౌషిక్ కుమారులు ఉన్నారు. ప్రవీణ్ గతంలో డ్రైవర్‌గా పనిచేయగా ప్రస్తుతం భవన నిర్మాణ రంగంలో కోర్ కటింగ్, డ్రిల్లింగ్ మిషన్ నడుపుతున్నాడు. స్రవంతి ఫుట్‌పైత్‌పై భోజనం విక్రయిస్తూ జీవనం సాగిస్తుంది.

**రెండో వివాహం వల్ల గొడవలు :** మొదట్లో వీరి కాపురం సజావుగానే సాగింది. కొన్నాళ్ల క్రితం స్రవంతి భర్త ప్రవీణ్ తనకు మరదలి వరుసయ్యే మహేశ్వరి అలియాస్ సోనిని రెండో వివాహం చేసుకున్నాడు. అప్పట్లో మహేశ్వరిని ప్రవీణ్ స్రవంతి వద్దకు కాపురానికి తీసుకురాగా గొడవ జరిగింది. దాంతో ఆమెను వేరే చోట ఉంచి అపుడప్పుడు ఆమె వద్దకు వెళ్లి వస్తుండేవాడు. ఈ క్రమంలో మొదటి భార్య స్రవంతితో ప్రవీణ్ నిత్యం గొడవ పడుతుండేవాడు. ఆయనతో కాపురం చేయలేనని స్రవంతి సొంతూరులోని కుల పెద్దలను ఆశ్రయించింది. దీనిపై పలు మార్లు పంచాయితీలు కూడా జరిగాయి. భర్త వేధింపులు నానాటికీ తీవ్రమవుతుండంతో మూడు రోజుల క్రితం స్రవంతి మళ్లీ భర్త సొంతూరులో పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టింది. భార్యతో కలిసి ఉంటానని బాగా చూసుకుంటానని ప్రవీణ్ కాళ్లావేళ్లా పడడంతో పెద్ద మనుషులు స్రవంతికి సర్దిచెప్పి దంపతులను కలిపారు. అనంతరం స్రవంతి, ప్రవీణ్ పిల్లలతో కలిసి సోమవారం హైదరాబాద్‌లోని ఇంటికి చేరుకున్నారు.

**పిల్లలకు ఉరేసి తల్లి ఉరేసుకుని ఆత్మహత్య :** సోమవారం రాత్రి ప్రవీణ్ భార్య స్రవంతితో గొడవపడ్డాడు. తన ఆనందానికి అడ్డొస్తున్నారంటూ ఆమెను తీవ్రంగా కొట్టాడు. దీంతో మనస్థాపానికి గురైన స్రవంతి మంగళవారం తన ఇద్దరు పిల్లలకు ఉరేసి తానూ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఉదయం పనులకు వెళ్లిన భర్త మధ్యాహ్న భోజనం కోసం ఇంటికి వచ్చాడు. అప్పటికే తలుపులకు గడియ పెట్టి ఉంది. ఎంత పిలిచినా భార్య బదులివ్వకపోవడంతో అనుమానం వచ్చి స్థానికుల సాయంతో తలుపులు బద్దలు కొట్టాడు. లోపలికి వెళ్లి చూడడంతో అప్పటికే భార్యతో పాటు ఇద్దరు కుమారుల మృతదేహాలు ఇంటి పైకప్పుకు వేళాడుతు కన్పించాయి. "పెళ్లి అయినా తర్వాత నుంచి ఖైత్లాపూర్‌లో నివాసం ఉంటున్నారు. కాకపోతే ఈ మధ్య ఒక అమ్మాయితో పరిచయం ఏర్పడంతో ప్రేమించి పెళ్లి చేసుకోవడం వల్ల వీరిద్దరి మధ్య గొడవలు, మనస్పర్థలు వచ్చాయి. ఈ సంఘటనలో నాలుగు రోజుల క్రితం భార్య అమ్మవారి ఇంటికి వెళ్లిపోయిన తర్వాత ఇద్దరు కూడా పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడుకుని అమ్మాయిని బాగా చూసుకుంటా అని ఇంటికి తీసుకొచ్చాడు. నిన్న సాయంత్రం నాలుగు గంటలకు ఇక్కడ వచ్చారు. రాత్రి ఏం జరిగిందో ఏమో విచారణ చేయాలి. ఉదయం ప్రవీణ్ పనికి వెళ్లిపోయాడు. మధ్యాహ్నం భోజనానికి వచ్చే సమయానికి ఇంట్లో తలుపులు పెట్టకుని ఆత్మహత్య చేసుకున్నారు.ద

**మానసికంగా కుంగిపోయి ఇలా :** స్రవంతి, పిల్లల మృతి చెందడంతో ఆవేశంలో మాణిక్యం తండాలోని ప్రవీణ్ ఇంటికి ఆమె బంధువులు నిప్పుపెట్టారు. ప్రవీణ్ మరో వివాహం చేసుకోవడం, స్రవంతిని భర్త ఇష్టం వచ్చినట్లు కొట్టడం వల్లే మానసికంగా మరింత కుంగిపోయిన స్రవంతి ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ముగ్గురి బలవన్మరణానికి కారణమైన నిందితుడు ప్రవీణ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**ఆత్మహత్య పరిష్కారం కాదు :** జీవితమన్నాక ఏదో ఓ సందర్భంలో సమస్యలు రావడం సహజమని, వాటికి సరైన రీతిలో ఆలోచిస్తే పరిష్కారమార్గాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. మీకు ఆత్మహత్యకు సంబంధించిన ఆలోచనలు వచ్చినా, తీవ్ర ఒత్తిడిలో ఉన్నా, మీ సమస్యను ఎవరితోనైనా పంచుకోవాలని అనుకుంటున్నా, మీకు సహకరించేందుకు హెల్ప్ పొందవచ్చు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI S HARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI . TELTEL/2021/81092 : PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com